# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



# TO-DAY TELANGANA టుడే తెలంగాణ

Telugu News Paper

తెలుగు దినపత్రిక · నిజం మా నైజం

సంపుటి: 3 సంచిక: 36 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ బుధవారం, అక్టోబర్ 29 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


**పంచాంగం - 29 అక్టోబర్ 2025 - బుధవారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - శరత్ ఋతువు
కార్తీక మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:17
సూర్యాస్తమయం - సా. 5:42
తిథి - సప్తమి ఉ. 9:21 వరకు
తరువాత అష్టమి
సంస్కృత వారం - సౌమ్య వాసరః
నక్షత్రం - ఉత్తరాషాఢ సా. 5:17 వరకు
తరువాత శ్రవణ
యోగం - ధృతి ఉ. 7:46 వరకు
కరణం - వనిజ ఉ. 9:21 వరకు, వనిజ ఉ. 9:21 వరకు
వర్జ్యం - రా. 9:40 నుండి రా. 11:20 వరకు
దుర్ముహూర్తం - ఉ. 11:37 నుండి మ. 12:22 వరకు
రాహుకాలం - ఉ. 11:59 నుండి మ. 1:25 వరకు
యమగండం - ఉ. 7:42 నుండి ఉ. 9:08 వరకు
గుళికాకాలం - ఉ. 10:34 నుండి ఉ. 11:59 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:41 నుండి తె. 5:29 వరకు
అమృత ఘడియలు - ఉ. 10:37 నుండి మ. 12:20 వరకు
అభిజిత్ ముహూర్తం - లేదు

# పత్తి రైతులకు శుభవార్త

- నేటి నుంచి సిసిఐ ద్వారా కొనుగోళ్లు
- పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయం
- వివరాలు వెల్లడించిన మంత్రి అచ్చన్నాయుడు



**అమరావతి, అక్టోబర్ 28:** రాష్ట్రంలో పత్తి రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. బుధవారం నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు నేటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు మిగతా2లో...



# మొంథా నేపథ్యంలో డివిజనల్ వార్ రూమ్‌లు

## - కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** 'మొంథా' తీవ్ర తుపాను నేపథ్యంలో సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా ఒడిశా, తెలుగు రాష్ట్రల్లో డివిజనల్ వార్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే, మిగతా2లో...

# జూబ్లీహిల్స్ ఎన్నికపై కాంగ్రెస్ వ్యూహం

## - డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు



**హైదరాబాద్, అక్టోబర్ 28:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ప్రతి డివిజన్ వారీగా మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉప ఎన్నికలో ప్రతి ఓటు కీలకమని భావించిన సీఎం, బలమైన మంత్రులను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో రహమత్‌నగర్ డివిజన్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మిగతా2లో...

# హరీష్ రావుకు పితృవియోగం

- తండ్రి సత్యానారాయణ కన్నుమూత
- బావకు నివాళి అర్పించి..అక్కను ఓదార్చిన కెసిఆర్
- కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి
- మంత్రులు పోన్నం తదితరుల నివాళి
- సంతాపం తెలిపిన సిఎం రేవంత్, వైఎస్ జగన్





**హైదరాబాద్, అక్టోబర్ 28:** సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం మిగతా2లో...

# మొంథా తుపానుపై పిఠాపురంలో అప్రమత్తత..

## - గంట గంటకు సమీక్షిస్తున్న పవన్ కల్యాణ్




# మావోయిస్టులకు భారీ దెబ్బ


- పలువురు అగ్రనేతల లొంగుబాటు
- డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- పుల్లూరి ప్రసాద్ రావు, బండిప్రకాశ్‌లో లొంగుబాటు
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి




# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే...

## - కూటమి నేతలకు చంద్రబాబు ఆదేశం

## - మొంథా తుఫాన్ నేపథ్యంలో సమీక్ష





**అమరావతి, అక్టోబర్ 28:** మొంథా తుపాను నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలంతా అందుబాటులో ఉండాలన్నారు. కూటమి కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రాత్రికి మచిలీపట్నం–కళింగపట్నం మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉంది. రియల్ టైమ్‌లోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నాం. పంట నష్ట నివారణ చర్యలను అధికారులకు తెలియజేశాం. ఆకస్మిక వరదల దృష్ట్యా ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ సిబ్బందిని మోహరించాం అని సీఎం తెలిపారు. మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడలాడిస్తోంది. ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి మిగతా2లో...

# ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ


- కంపెనీలకు రూ.37,952 కోట్ల చెల్లింపులు
- కేంద్ర కేబినెట్ నిర్ణయంపై కిషన్ రెడ్డి వివరణ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి మిగతా2లో...

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

## - 8వ వేతన సవరణ కమిషన్‌కు కేబినెట్ ఆమోదం




**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. కోటీ పదిహేను లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, పింఛనుదారుల.. జీతాలు, పింఛన్లు పెంచేందుకు వీలుగా 8వ వేతన కమిషన్‌కు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజన దేశాయ్ ఈపే కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా మిగతా2లో...

# తుఫాన్ అనంతర చర్యలపై దృష్టి

- ప్రాణనష్టం జరక్కుండా చర్యలు చేపట్టాం
- అన్ని రకాలుగా అండగా ఉండేలా సన్నద్ధం
- మీడియా సమావేశంలో మంత్రులు లోకేశ్, అనిత

**అమరావతి, అక్టోబర్ 28:** మొంథా తుపాన్ ప్రభావం 40 లక్షల మందిపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. ఎక్కడా ప్రజల ప్రాణాలకు ముప్పు ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు లోకేశ్, అనితలు స్పష్టం చేశారు. ఈ తుపాన్ ప్రభావం ఉన్న 1,320 గ్రామాల ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించామన్నారు. 1906 షెల్టర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇప్పటికే తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవులు ప్రకటించామని.. వాటిని షెల్టర్లుగా మార్చామని వివరించారు. ఈ విపత్తు సమయంలో 11 ఎన్డీఆర్ఎఫ్, 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మొంథా తుపాన్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యూఏఈకి వెళ్లక ముందు సమీక్ష నిర్వహించారని లోకేశ్, హోం మంత్రి అనిత తెలిపారు. మిగతా2లో...



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మావోయిస్టులకు భారీ దెబ్బ

**హైదరాబాద్,మన జనప్రగతి అక్టోబర్ 28:** మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్టాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మొంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

# లీడర్ నుంచి కేడర్ వరకు అంతా అక్కడే...

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నాయుడు మంగళవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా రెండ్రోజులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్థవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్థవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామ న్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# తుఫాన్ అనంతర చర్యలపై దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

ఈ తుపాన్ పై ఇప్పటి వరకు ఆయన 12 సార్లు సమీక్ష నిర్వహించారని వెల్లడించారు. మంగళవారం రాజధాని అమరావతిలో మంత్రులు లోకేశ్, అనిత విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ రాత్రి 11.30 గంటలకు ఈ తుపాన్ ల్యాండ్ ఫాల్ అవుతుందని తాము అంచనా వేస్తున్నట్లు చెప్పారు. తుపాన్ దిశను బట్టి సిబ్బందిని మోహరించామన్నారు. గతంలో పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు సీపీడబ్ల్యూ బృందాలను ఏర్పాటు చేసి జనరేటర్లు సిద్ధం చేశామని మంత్రి నారా లోకేశ్ గుర్తు చేశారు. అలాగే సెల్ టవర్ల వద్ద జనరేట్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మంగళవారం రాత్రి అంతా ఆర్టీజీఎస్‌లో ఉండి తుపానును మానిటరింగ్ చేస్తామన్నారు. ఇక ప్రతి రెండు గంటలకు ఒకసారి సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తారని తెలిపారు. తుపాన్ తీరం దాటిన అనంతరం సహాయ, పునరావాస చర్యలను సకాలంలో నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బీచ్‌లు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ల వద్దని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. తమకు సహకరించాలని ప్రజలకు మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బీచ్‌లకు వెళ్లి వీడియోలు చేయడం సరికాదని పేర్కొన్నారు. తుపాన్ ప్రభావం నేపథ్యంలో ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఇప్పటికే తాము మాట్లాడామన్నారు. వందలాది గ్రామాలకు తీవ్ర ముప్పు పొంచి ఉందని.. వారిని తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించామని చెప్పారు. ప్రజలు సైతం చెట్లు పడిపోయిన విషయాన్ని ఫొటోలు తీసి పంపితే వెంటనే వాటిని క్లియర్ చేస్తున్నామని వివరించారు. తుపాన్ అధిక ప్రభావం ఉన్న గ్రామాల్లో 10 నిమిషాల్లో రహదార్లు క్లియర్ చేయాలని సీఎం చంద్రాబాబు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. చాలా ప్రాంతాల్లో ఫ్లెక్సీలు ఇప్పటికే తొలగించామన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టామన్నారు. వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా అలర్ట్‌లు పంపుతున్నామని తెలిపారు. రియల్ టైమ్‌లో రిపోర్టులను ప్రధాని కార్యాలయానికి ఎప్పటికప్పుడు పంపిస్తున్నామని చెప్పారు. ఇక రాత్రి 11.30 గంటల నుంచి రిలీఫ్ రీహ్యాబిలిటేషన్ వివరాలు సైతం ప్రధానికి తెలియజేస్తామన్నారు. నియోజక వర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు ఉండేలా వారితో ఇప్పటికే మాట్లాడినట్లు వివరించారు. అందరూ సిద్ధంగా ఉండాలన్నదే తమ ఉద్దేశ్యమని మంత్రులు స్పష్టం చేశారు. శాటిలైట్ల ద్వారా కింద ఎంత నీరు ఉందో కూడా చూసే అవకాశం ఉందన్నారు. అందుకు తగినట్లుగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులు ఇప్పటికే తీరానికి చేరుకున్నారని మంత్రులు నారా లోకేశ్, అనిత వివరించారు.

# హరీష్ రావుకు పితృవియోగం

(మొదటి పేజీ తరువాయి)

ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీశ్ రావును ఓదార్చారు. సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణెళిశ్ గుప్తా, మెతుకు ఆనంద్, హరీశ్ రావును పరామర్శించారు

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరించనున్నారు. ప్రస్తుత 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగుస్తోంది. ఆ తర్వాత కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌లో ఛైర్‌పర్సన్, ఇద్దరు సభ్యులు ఉండనున్నారు. ఈ సంఘం 18 నెలల్లో సిఫార్సులు ఇవ్వనుందని కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలో సుమారు 50 లక్షల మంది కేంద్ర ఉద్యోగులు, 65 లక్షల మంది పింఛనుదారుల వేతనాలు, భత్యా లు ఎంత ఉండాలో నిర్ణయించడంలో వేతన సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థి తులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది.

# ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

(మొదటి పేజీ తరువాయి)

జి.కిషన్‌రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కారక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడు తున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వ ంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూ మినియం ఫాస్పేట్ , మోనో అల్యూమినియం ఫాస్పేట్ , మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్పేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్పేట్ , పొటాష్ డెరైవ్డ్ మొలాసెస్ , అల్యూమి నియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీ యంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.

# పత్తి రైతులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు పక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశిరచిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. మొంథా తుపాను నేపథ్యంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇంతకంటే పెద్ద ఉపద్రవాలను పక్కా ముందస్తు ప్రణాళికతో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతంగా అధిగమించగలిగామన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను, కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. తుపాను కారణంగా రైతులు నష్టపోతే.. పూర్తిగా ఆదుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు.

# మొంథా నేపథ్యంలో డివిజనల్ వార్ రూమ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు డివిజన్లలో అవసరమైన సామగ్రి, యంత్రాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మొంథా తుపాను దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై నివేదిక కోరారు. తీసుకోవాల్సిన మరిన్ని చర్యలపై దిశానిర్దేశర చేశారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ప్రయాణికులకు అసౌకర్యాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర వేళల్లో సత్వరం స్పందించాలన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై కాంగ్రెస్ వ్యూహం

(మొదటి పేజీ తరువాయి)

పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను నియమించారు. బోరబండ డివిజన్ బాధ్యతలు సీతక్క, మల్లు రవికి అప్పగించారు. వెంగళ్ రావునగర్ డివిజన్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సమన్వయం చేస్తారు.సోమాజిగూడ డివిజన్ పర్యవేక్షణ బాధ్యతలు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ వహించనున్నారు. షేక్‌పేట డివిజన్ బాధ్యతలు కొండా సురేఖ, వివేక్ తీసుకుంటారు. ఎర్రగడ్డ డివిజన్‌ను దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు చూసుకుంటారు. అలాగే యూసుఫ్‌గూడ డివిజన్ పర్యవేక్షణ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నంలకు అప్పగించారు. ఉప ఎన్నికలో సమన్వయం, ప్రచార వ్యూహం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రతి మంత్రి స్థాయిలో పర్యవేక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# మొంథా తుపానుపై పిఠాపురంలో అప్రమత్తత..

**అమరావతి,మన జనప్రగతి అక్టోబర్ 28:** మొంథా తుపాను ప్రభావం పిఠాపురం నియోజకవర్గంపై తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం అప్రమత్తంగా ఉండి, సర్వ సన్నద్ధతతో ఏర్పాట్లు చేశారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం పుట్టినరోజు వేడుకలు




**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మెంబర్ శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాజుల రామ్ భాయ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, 39 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వెంకన్న, వార్డు కాంగ్రెస్ నాయకులు నీల చంద్రశేఖర్, బాణాల రాము, అక్కినపల్లి సైదులు, దేవరకొండ సాయికుమార్ లు పుట్టినరోజు వేడుకలు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రైవేట్ ఆస్పత్రులలో పలు వ్యాధులతో చికిత్స పొందిన సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు చెందిన వారికి 18లక్షల రూపాయిలు విలువగల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది అభాగ్యులు సకాలంలో చికిత్స పొందలేక ప్రైవేట్ ఆస్పత్రిలలో అప్పులు చేసి,ఖర్చు పెట్టుకున్న బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉందని ఆయన అన్నారు.పేదలకు ఖరీదైన శస్త్ర చికిత్సలను అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని



చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ పరిమితిని పది లక్షలకు పెంచారని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో 200లకు పైగా ఎల్ఓసి లను సహాయ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సహాయ నిధులు మంజూరు చేపించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, కోతి గోపాల్ రెడ్డి, చింతమల్ల రమేష్, తూముల సురేష్, ధరావత్ వీరన్న నాయక్, నాగుల వాసు,అబ్దుల్ రహీం, అనంతుల యాదగిరి,సిద్ధిక్, రావుల రాంబాబు, సాయి నేత, ఆలేటి మాణిక్యం,లక్ష్మీ మకట్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 48 గంటల పాటు వర్షాలు కురిసే అవకాశం






**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులపై రెండు రోజులు పాటు టార్పలిన్ పట్టాలు కప్పే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం, ఎన్ డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే అర్వపల్లి, వేల్పుచర్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెంథా తుఫాన్ ప్రభావం జిల్లాలో ఉన్నందున రెండు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరి పొలాలు కోయకుండా రైతులు సహకరించాలని, అలాగే ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యపు రాశులపై నిర్వాహకులు టార్పాలిన్ పట్టాలు ఉంచాలని సూచించారు. డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్,ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏ ఓ గణేష్, ఎ ఈ ఓ సత్యం, ఏ పి ఎం రాంబాబు, సెంటర్ ఇంచార్జి విజయ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .

- ఏ విద్యార్థుల ప్రతిభకు ఫిదా
- ఏ విద్యార్థులకు చక్కని విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు ప్రశంసం.





**టుడే తెలంగాణ న్యూస్ ఆర్వపల్లీ మండలం**

ఆయనకు చదవంటే ప్రాణం. విద్యార్థులు అంటే ఇష్టం.ఆయన జిల్లాకే బాస్ . అయితేనెం విద్యార్థులు కనబడగానే తానొక ఉపాధ్యాయుడిగా మారిపోతాడు. ఆయనే మన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .ఆయన ఎక్కడికి వెళ్లినా తప్పనిసరిగా ఒక పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటిస్తే కానీ తృప్తి చెందడు.చదువే అన్నింటికీ మూలమని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రతిరోజు తన పర్యటనలో భాగంగా ఒక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు తానే ఒక ఉపాధ్యాయుడిగా మారతారు. ఇందులో భాగంగానే మంగళవారం ఆయన సూర్యపేట జిల్లా, జాజిరెడ్డిగూడెం మండలం, రామన్నగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. వెంటనే 4,5 తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. వారితో ఇంగ్లీషు చదివించి తెలుగులో అర్థాలను అడిగి తెలుసుకున్నారు. అంతటితో ఆగకుండా గణితంలో సంకలనం, వ్యవకలనం, గుణాంకాలను బోర్డు పై లెక్కలు చేయించి వారితోనే సమాధానాలు రాబట్టారు. ఒక ఉపాధ్యాయుడి మాదిరిగా ప్రతి విద్యార్థి నోట్ బుక్స్ తీసుకొని పరిశీలించారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు సరైన సమాధానాలు చెప్పడం, చక్కగా రాయడం, మంచి ప్రతిభను చూపించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ సంతోషంతో విద్యార్థులకు బహుమతులను అందజేశారు. "ఉపాధ్యాయులంటే ఇలా ఉండాలి .ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థులు చదువులోనే కనిపిస్తుంది. ఎప్పటికీ ఇలాగే బోధించండి. మంచి పేరు తెచ్చుకోండి" అని ఉపాధ్యాయులు ధర్మయ్య, నీరజ, సుధారాణి, వెంకన్న లను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తుండడం పట్ల దానివల్ల విద్యార్థులు బాగా చదువుతూ ఉండడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అభివృద్ధికి చదువే కారణం అని ప్రగాఢంగా విశ్వసించే జిల్లా కలెక్టర్ ప్రతి విద్యార్థికి కింది తరగతి నుండే చదవడం, రాయడం రావాలని, అలాగే గణితం, ఇంగ్లీష్ లాంటి సబ్జెక్టుల్లో కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని అప్పుడే ఉన్నత తరగతుల్లో ఆయా సబ్జెక్టులపై పూర్తి పట్టు సాధిస్తారని అంటారు. ఇందులో భాగంగానే ప్రతి పాఠశాలలో తాను వెళ్లినప్పుడు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించడం, ఉపాధ్యాయులకు ఆ విధంగా బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించడం చేస్తున్నారు .బాగా చదివే పిల్లలను ప్రశంసించడమే కాకుండా, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసి వారు ఇంకా బాగా చదివే విధంగా ప్రోత్సహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట డి ఎస్ ఓ మోహన్ బాబు, డి ఎం రాము, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు ధర్మయ్య, ఉపాధ్యాయనీలు నీరజ, సుధారాణి, వెంకన్న ఉన్నారు

# రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రయాణ సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

- వాహనాలపై నిలబడి ప్రయాణం చేయడం ప్రమాదం
- సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారులు ముందుకు రావాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పి కె నరసింహ

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం మంగళవారం జిల్లా ఎస్పి కె నరసింహ నిర్వహించి గత నెలలో జరిగిన నేరాల స్థితిగతులను సమీక్షించారు. అనంతరం కేసు దస్త్రాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు.నేర నిరూపణలో సిబ్బంది సాంకేతిక సామర్థ్యం కలిగి ఉండాలి, పిర్యాదులపై త్వరగా స్పందించి సంఘటనా స్థలానికి త్వరగా చేసుకోవాలి, రాత్రిళ్ళు పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలి, కేసులు పెండింగ్ లేకుండా వేగంగా దర్యాప్తు చేయాలి, కేసుల్లో నేరస్తులకు త్వరగా శిక్షలు పడేలా పని చేయాలి, పోక్సో కేసుల్లో, మహిళా సంభంద కేసుల్లో వేగంగా దర్యాప్తు చేసి కోర్టులతో సమన్వయంగా పని చేసి నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలి. పోలీసు పని విభాగాల్లో సమర్థవంతంగా పని చేయాలి, పోలీసు వేగవంతమైన సేవలు అందించినప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదంలో ఒక్క ప్రాణం కూడా పోకుండా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. నిత్యం



తనిఖీలు నిర్వహిస్తూ వాహన దారులను ప్రజలను రోడ్డు భద్రత పట్ల అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నివారణలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఎక్కువ మొత్తంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను, వ్యాపారులను ప్రోత్సహించాలి అని తెలిపారు.ప్రయాణ సమయంలో ప్రజలు వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రమాదాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వాహనాలపై నిలబడి ప్రయాణం, ఎక్కువ మంది ప్రయాణం చేయడం ప్రమాదమని గుర్తు చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు అక్రమ రవాణాలకు పాల్పడితే అలాంటి వారిని ఉపేక్షించమని హెచ్చరించారు.స్టేషన్ హౌస్ ఆఫీసర్ పని విభాగాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ గత నెలలో కేసుల దర్యాప్తు, ఇన్వెస్టిగేషన్ లో బాగా పని చేసిన కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్ ను, సూర్యాపేట టూ టౌన్ ఎస్సై శివతేజ ను, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ లను అభినందించి రివార్డ్



అందించారు.బాధితులకు వేగవంతంగా పోలీసు సేవలు అందించడంలో పోలీసు వాహనాలు కీలకమని తెలిపారు. పోలీసు వాహనాలను తనిఖీ చేశారు. ప్రజలకు సేవలు అందించే అవహనాలు పూర్తి కండిషన్ లో ఉండాలని వాటిని ఎక్కువ కాలం ఉపయోగించాలి ఎప్పటికప్పుడు నాణ్యత పరిశీలించుకోవాలి, సర్వీసింగ్ చేయించాలని డ్రైవర్లకు సూచించారు. పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని పోలీస్ మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అడ్మిన్ అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు,ఇన్స్పెక్టర్లు శివశంకర్, ప్రతాప్ లింగం,రామకృష్ణా రెడ్డి, చరమందరాజు,నాగేశ్వరరావు, నరసింహారావు,రాజశేఖర్, వెంకటయ్య, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ,ఎస్ఐ కోర్ సిబ్బంది,డిసిఆర్బి సిబ్బంది పాల్గొన్నారు..

# ఈనెల 30న హుజూర్ నగర్ లో జరిగే జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశానికి. జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

ఈనెల 30న హుజూర్ నగర్ లో జరిగే జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం భవనంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటంలో అగ్ర గ్రామీణ పోరాడి ప్రాణ త్యాగాలు చేసి అనేక ప్రజా సంఘాల నిర్మించి వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసిన పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడి త్యాగాలు చేసిన పార్టీ ఈ దేశంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని ముగింపు సభ ఖమ్మంలో డిసెంబర్ 26న ఐదు లక్షల మందితో ఈ సభ నిర్వహించబోతుందని ఇది చరిత్రలో నిలిచిపోయే విధంగా జరపనున్నట్లు ఆయన తెలియజేశారు. అకాల వర్షాలు కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు




ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు. ఈ వర్షాలతో వరి పంట పడిపోవడంతో పాటు రైతులు నష్టపోయారని రైతులలో సన్న, చిన్న కారు రైతులు, కౌలు రైతులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. నష్టపోయిన రైతులకు 20వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ పట్టణంలో జరుగుతున్న జిల్లా స్థాయి మండల, పట్టణ కౌన్సిల్ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, శాసన మండల సభ్యులు నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ గన్నా చంద్రశేఖర్ పాల్గొంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, పట్టణ కమిటీ సభ్యులు దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, గాలి కృష్ణ, చిట్టిప్రోలు కోటయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు సుపరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు






**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సరియైన రీతిలో ప్రజలకు చేరే విధంగా అధికారులు పారదర్శకతతో,బాధ్యతగా విధులు నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ అర్హులైన వారిని మాత్రమే గుర్తించాలని కలెక్టర్ సూచించారు. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ క్షేత్రస్థాయిల అధికారులు విధి నిర్వహణలో ఏమైనా తప్పు చేసిన, లబ్దిదారుల ఎంపికలో ఏమైనా అవకతవకలు జరిగిన లోతుగా విచారించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అధికారులు భాద్యతతో నిజాయితీగా,నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మంచిగా




సేవ చేయాలని కోరారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించబ డుతుందని తెలిపారు.విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ టో ల్ ఫ్రీ నెంబర్ 14432 గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. తదుపరి విజిలెన్స్ పోస్టర్ ను ఆవిష్కరించి అధికారులచే ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కె సీతారామరావు,విజిలెన్స్ అధికారులు దశరథ,రాంబాబు, అధికారులు హాజరైనారు.

TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

## మొంథా తుపాన్ ఎఫెక్ట్ విమానాలు రద్దు



హైదరాబాద్: మొంథా తుపాన్ ప్రభావం కారణంగా శంషాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం వెళాల్సిన విమానాలు రద్దు అయినట్లు అధికారులు తెలిపారు. శంషాబాద్ నుంచి బయల్దేరాల్సిన 18 విమానాలు రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. మొంథా తుపాన్ కారణంగా వాతావరణం అనుకూలించక పోవడంతో విమానాలు రద్దు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.మొంథా తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో.. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. జనజీవనం అస్తవ్యస్తం అవుతోంది. రహదారులపై నీరు చేరడంతో.. చెరువులను తలపిస్తున్నాయి. పలు కాలనీలు వరద నీరుతో జలదిగ్బంధం అయ్యాయి. తుపాన్ ప్రభావం ఉన్న ప్రాంతాల ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. మరోవైపు వాతావరణంలో తీవ్ర మార్పులు చోటుచేసుకోవడంతో ఏపీకి రావాల్సిన విమానాలను అధికారులు రద్దు చేశారు.

## అక్క లక్ష్మమ్మను ఓదార్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



హైదరాబాద్ : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణ మంగళవారం తెల్లవారుజామున కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హరీశ్‌రావు నివాసానికి చేరుకున్నారు. తన బావ సత్యనారాయణ భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు.తన బావతో (కేసీఆర్ 7వ సోదరి, అక్క లక్ష్మీ భర్త) తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## బీఆర్ఎస్‌లోకి మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి



కొండాపూర్, అక్టోబర్ 28 : చందా నగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి బీజేపీనీ వీడి బీఆర్ఎస్ లో చేరనుంది. నవంబర్ 2న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ గూటికి (సొంత పార్టీ) చేరనున్నట్లు ఆమె మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది.ఇది వరకే మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఇతర పార్టీలలో ఉన్న ఉద్యమకారులు సొంత పార్టీలోకి రావాలని, శేరిలింగంపల్లిలో పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. నవంబర్ 2న పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరేందుకు తరలి రావాలన్నారు.

## ఐదు రోజుల్లోనే వారి ఖాతాల్లోకి డబ్బులు



హైదరాబాద్, అక్టోబరు 28 : తెలంగాణలో పత్తి అమ్మకాలు మొదలయ్యాయి. వాస్తవానికి రాష్ట్రంలో దసరా పండగ కన్న ముందే పత్తి విక్రయాలు మొదలవుతాయి. ఈ సమయానికి అవి ఊపందుకుంటాయి. అయితే ఈసారి మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఈ సంవత్సరం వర్షాకాలం ముందుగానే ప్రారంభం అవుతుందని చెప్పారు. అన్నట్లుగానే దేశంలోకి నైరుతి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించాయి. ప్రారంభంలో కాస్త ఆలస్యంగా అయిన వర్షాలు.. ఇప్పుడు మాత్రం రైతులను తెగ ఇబ్బంది పెడుతున్నాయి.అకాల వర్షం వల్ల పంటలు భారీగా దెబ్బ తింటున్నాయి. ప్రస్తుతం కురుస్తోన్న వర్షాల వల్ల పత్తి రైతులు బాగా ఇబ్బంది పడుతున్నారు. ప్రారంభంలో వాన లేదు.. ఇప్పుడు వద్దంటున్నా కురిసి రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు మంచి ధర లభించాలంటే.. సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాల్లోనే పత్తి అమ్మాలని అంటున్నారు మంత్రి కొండా సురేఖ . ఆ వివరాలు..పత్తి రైతులకు మంత్రి కొండా సురేఖ శుభవార్త చెప్పారు. అన్నదాతలు సీసీఐ కేంద్రాల్లో పత్తి అమ్ముకుంటే ఐదు రోజుల్లోనే వారి బ్యాంకు అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయని మంత్రి కొండా సురేఖ చెప్పుకొచ్చారు. దీనికి తోడు.. రైతులు కపాస్? కిసాన్? యాప్? ద్వారా నాణ్యమైన పత్తిని తీసుకుని వచ్చి మంచి ధరను పొందాలని సూచించారు. సోమవారం వరంగల్? ఎనుమాముల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాన్ని మంత్రి సురేఖ నేడు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ వివరాలు.గత బీఆర్?ఎస్? పాలనలో రైతులకు చేసిందేమిలేదని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. అందుకే తమ ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర పెంచారని గుర్తు చేశారు. అలానే పత్తి రైతులు పట్టా పత్తిలో తేమ 8 శాతం మించకుండా ఇంటివద్దే ఆరబెట్టి తీసుకురావాలని మంత్రి సురేఖ సూచించారు. అంతేకాక తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. రైతులకు ఇబ్బందులు ఉంటే టోల్? ఫ్రీ నంబర్? 18005995779, వాట్సాప్? నంబర్? 8897281111 కు కాల్ చేసి చెప్పాలన్నారు.

## మావోయిస్టులకు బిగ్ షాక్ అగ్రనేతల లొంగుబాటు



హైదరాబాద్, అక్టోబరు 28 : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులు వరసగా లొంగిపోతున్న సంగతి తెలిసిందే. తాజాగా అదే బాటలో మరికొంతమంది మావోయిస్టు అగ్రనేతలు చేరారు. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు (మంగళవారం) లొంగిపోయారు. డీజీపీ ఎదుట మావోయిస్టు కేంద్ర కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న, చంద్రన్న, మావోయిస్టు రాష్ట్ర కమిటీ మెంబర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షల రివార్డు ఉంది.అలాగే, బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్‌లపై రూ.20 లక్షల రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటివరకు మొత్తం 427 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అందులో 8 మంది రాష్ట్ర కమిటీ, మరో ఇద్దరు కేంద్ర కమిటీ మెంబర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిశారు: డీజీపీ శివధర్ రెడ్డిమావోయిస్టులు చంద్రన్న, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పిలుపు మేరకు.. మావోయిస్టులు అజ్ఞా తం నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిశామని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావుది పెద్దపల్లి జిల్లా అని తెలిపారు. చంద్రన్న15 ఏళ్లు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారని గుర్తుచేశారు. చంద్రన్న మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు డీజీపీ శివధర్ రెడ్డి.1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చంద్రన్న పనిచేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీగా ఆయన ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశా రని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు డీజీపీ శివధర్ రెడ్డి. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చింది: పుల్లూరి ప్రసాద్ రావుమావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు కేంద్ర కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానేప్పుడూ కూడా విజ్ఞుడినేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.అభివృద్ధిలో కలిసి పనిచేయడానికి లొంగిపో యాం.'మాది లొంగుబాటు కాదు.. అభివృద్ధిలో కలిసి పనిచేయడానికి లొంగిపోయాం. ఇప్పటివరకు ఉద్యమంలో పీడిత ప్రజల కోసమే పని చేశాను. భవిష్యత్తులో కూడా ప్రజల కోసమే పని చేస్తాను. మా సిద్ధాంతం ఓడిపోలేదు, ఓడించడం ఎవరితరం కాదు. మా భావాజాలంతో భవిష్యత్తులో మరింత మంది ముం దుకు వచ్చే అవకాశం ఉంది. ప్రజల మధ్య ఉండి నేను సేవ చేయాలనుకున్నాను. మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి అలియాస్ దేవ్‌జీని ఎన్నుకున్నారు. దేవ్‌జీని నేను సపోర్ట్ చేస్తున్నాను. ఆయుధాలను పార్టీకి ఇచ్చి లొంగిపోయాను. కేంద్రప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్‌తో మేము లొంగిపోయాం. సీఎం రేవంత్‌రెడ్డి చెప్పడంతోనే మేము లొంగిపోయాం. రేవంత్‌రెడ్డి సూచనలతోనే జనజీవన స్రవంతిలోకి వస్తున్నాం. ఇది లొంగుబాటు కాదు.. రాబోయే రోజుల్లో ప్రజల కోసమే వస్తున్నాం. నేను ఏమి ఆశించడం లేదు. చాలామంది మావోయిస్టులు చనిపోయారు.. మా సిద్ధాంతం మేరకు ముందుకెళ్తున్నాం. మావోయిస్టు పార్టీలో అంతర్గత చీలికలు జరిగాయి. దేవోజి సీపీఐ మావోయిస్టు కార్యదర్శిగా ఉన్నారు. ఎవరి మార్గం వాళ్లు ఎంచుకున్నారు.. మేము లొంగిపోవాలని అనుకున్నాం. సోనీ మమ్మల్ని వ్యతిరేకిస్తోంది. దేశమంతా కేడర్ ఉంది' అని పుల్లూరి ప్రసాద్ రావు పేర్కొన్నారు.

## నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలి



జడ్చర్ల, అక్టోబర్ 28: ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు.తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాక ముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూ రు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రేవంత్ రెడ్డి గెలిచి కూడా రెండేళ్లు అయ్యిందని చెప్పారు. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ కోసం భూములు ఇవ్వటానికి ఇక్కడి ప్రజలు పెద్ద మనసు చేసుకొని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు



హైదరాబాద్, అక్టోబరు 28 : తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక పోరు కీలక దశకు చేరుకుంది. గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ తమ ప్రచారంలో వేగాన్ని గణనీయంగా పెంచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల వ్యూహంలో భాగంగా, నియోజకవర్గంలోని డివిజన్ల వారీగా సీనియర్ మంత్రులకు ప్రచార బాధ్యతలను అప్పగించారు. మంత్రులను ముఖ్య ప్రచారకులుగా నియమించి . అన్ని ప్రాంతాలను ముమ్మరంగా కవర్ చేసేలా నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ప్రచార బృందాలను పర్యవేక్షిస్తున్నారు. మంత్రులకు అప్పగించిన డివిజన్ల వారీగా ప్రచార బాధ్యతలు ఇలా ఉన్నాయి. షేక్ పేట డివిజన్‌లో ప్రాంతంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి , కొండా సురేఖ ప్రచార బాధ్యతలు స్వీకరించారు. యూసుఫ్ గూడ డివిజన్ ప్రాంతంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.రహమత్ నగర్ డివిజన్ ప్రాంతంలో బాధ్యతను మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు అప్పగించారు. ఎర్రగడ్డ డివిజన్‌లో మంత్రులు దామోదర రాజనర్సింహ , జూపల్లి కృష్ణారావు ప్రచారం చేస్తున్నారు. బోరబండ డివిజన్‌లో మంత్రి సీతక్క , ఎంపీ మల్లు రవిలు ఈ డివిజన్‌లో పర్యటిస్తున్నారు. వెంగళ్ రావు నగర్ డివిజన్ బాధ్యతలను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరికి అప్పగించారు. సోమాజిగూడ డివిజన్‌కు.. మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ ప్రచారం చేయనున్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్రలు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున మంత్రులు నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్రలు.. ఇంటింటి ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా.. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. బీఆర్ఎ, బీజేపీ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థిపై చేస్తున్న విమర్శలు, ఆరోపణలను కూడా మంత్రులు తిప్పికొడుతూ ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తున్నారు. ఈ ఉప ఎన్నికల విజయం కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో ఉన్న ఆదరణకు చిహ్నంగా మారుతుందని పార్టీ విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

## రైతులకు మరిన్ని సేవలు అన్నీ ఒకేచోట




జగిత్యాల జిల్లా : వెల్గటూర్ మండల కేంద్రంలో రైతులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో కోరమాండల్ సంస్థకు చెందిన 'మన గ్రోమోర్' వ్యాపార కేంద్రాన్ని ప్రారంభించారు. వ్యవసాయ శాఖ అధికారి సాయి కిరణ్, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రోమోర్ అధికారులు మాట్లాడుతూ. తమ కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, సాంకేతిక సలహాలతో సహా వ్యవసాయానికి అవసరమైన అన్ని సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కేంద్రం వల్ల పంట దిగుబడిని పెంచుకునేందుకు రైతులకు సహాయం లభిస్తుంది.వ్యవసాయ రంగానికి మరింత సాంకేతిక సహకారాన్ని, నాణ్యమైన సేవలను అందించే లక్ష్యంతో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న 'మన గ్రోమోర్' వ్యాపార కేంద్రం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రారంభమైంది. వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతుల సమక్షంలో ఈ నూతన కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు.రైతులకు సమగ్ర సేవలే లక్ష్యం.వెల్గటూర్ ప్రాంత రైతులకు వ్యవసాయానికి అవసరమైన సమగ్ర పరిష్కారాలను ఒకేచోట అందించే ఉద్దేశంతో ఈ గ్రోమోర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కేంద్రాన్ని వ్యవసాయ శాఖ అధికారి సాయి కిరణ్, స్థానిక మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్ , మాజీ ప్యాక్స్ ఛైర్మన్ పోనుగోటి రాం మోహన్ రావు వంటి ప్రముఖులు ప్రారంభించారు.గ్రోమోర్ సంస్థ అధికారులు మాట్లాడుతూ.. తమ కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు వంటి అన్ని రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వీటితో పాటు.. పంటలకు సంబంధించిన సాంకేతిక సలహాలు, నేల పరీక్ష సేవలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామని వివరించారు.ఈ మన గ్రోమోర్ కేంద్రం ద్వారా రైతులకు సరైన సమయంలో, సరైన ధరలకు ఉత్పత్తులు లభించడం వలన.. వారు తమ పంట దిగుబడిని, ఆదాయాన్ని పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని సంస్థ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గోళ్ల తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి తో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతు సంక్షేమానికి కృషి చేయడంలో ఈ కేంద్రం ముఖ్య పాత్ర పోషిస్తుందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా.. తెలంగాణలో రైతు రుణ మాఫీ కాని రైతులు చాలా మంది ఉన్నారు. పెండింగ్ లో ఉన్నవారిలో అర్హులను గుర్తించి త్వరలోనే వారికి కూడా రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయనున్నారు. అతి త్వరలోనే వారి ఖాతాల్లలో రుణమాఫీ నిధులు జమ కానున్నాయి.

## ఈ-వేలం నుంచి హెచ్ఎండీఏ తప్పుకున్నట్లే




హైదరాబాద్ సిటీ: నగర శివారు ప్రాంతాల్లో లేఅవుట్ల అభివృద్ధిపైనే హైదరాబాద్ మహా నగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) ఫోకస్ పెట్టింది. గతంలో ఇతర సంస్థలకు చెందిన భూములను సైతం అభివృద్ధి చేసి హెచ్ఎండీఏ విక్రయించింది. ప్రస్తుతం ప్లాట్ల ఈ-వేలం నుంచి హెచ్ఎండీఏ పూర్తిగా తప్పుకున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల బాచుపల్లి, బహదూర్‌పల్లి తదితర ప్రాంతాల్లోని ప్లాట్లు ఈ-వేలంలో అమ్ముడుపోలేదు. ఇటీవల కాలంలో రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన విక్రయాలకు అనూహ్య స్పందన వచ్చింది. ఆ సంస్థ ద్వారానే ఇకపై అమ్మకాలు జరపాలని నిర్ణయించినట్లు తెలిసింది.గతంలో ఇలా.హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో గతంలో ఓపెన్ ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల ఫ్లాట్లు, స్థలాల విక్రయం చేపడితే దేశ, విదేశాలకు చెందినవారు పోటీ పడి కొనుగోలు చేసేవారు. గత ప్రభుత్వంలో ప్లాట్ల ఈ-వేలం ద్వారానే హెచ్ఎండీఏ దాదాపు రూ.13వేల కోట్ల ఆదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి సమకూర్చింది. డెవలపర్లకు, రియల్ ఎస్టేట్ సంస్థలకు భవన చూపించింది. ఉప్పల్ భగాయత్, కోకాపేట నియోపోలీసు ప్రజలు ప్లాట్ల వేలంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించింది. అప్పట్లో ప్లాట్ల వేలంలో ఎస్టేట్ విభాగంతో పాటు ఇంజనీరింగ్, ప్లానింగ్ అన్ని విభాగాలూ భాగస్వామ్యమయ్యేవి.ఇటీవలి కాలంలో విఫలంహెచ్ఎండీఏ ఆధ్వర్యంలో దసరా పండగకు ముందు బాచుపల్లి, తుర్కయంజాల్‌తో పాటు వివిధ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలను వేలం వేశారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# పత్తి రైతులకు సర్కార్ శుభవార్త





**అమరావతి, అక్టోబర్ 28:** రాష్ట్రంలో పత్తి రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. (బుధవారం) నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు రేపటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు. 2025-26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ వివరాలను సీఎం యాప్‌లో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ (వీఏఏ) ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ తర్వాత 'కపాస్ కిసాన్' యాప్‌లో అదే వీఏఏ సహాయంతో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. స్లాట్ ప్రకారం సీసీఐ నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు లోబడి కొనుగోలు కేంద్రాల ద్వారా (జిన్నింగ్ మిల్లుల ద్వారా) మాత్రమే పత్తిని అమ్ముకోవాలని మంత్రి కోరారు. ఇందు కోసం జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెటింగ్ అధికారులు దిగువ స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ వీఏఏలు రైతులకు పూర్తి సహకారం అందించేలా పర్యవేక్షించాలన్నారు. పత్తి కొనుగోలును విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# సాయంత్రం 5 తర్వాత అన్నీ క్లోజ్: మంత్రి అచ్చెన్నాయుడు




**కోనసీమ, అక్టోబర్ 28:** ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మన చేతిల్లో లేదని. కానీ ప్రజల ప్రాణాలు, ఆస్తి నష్టం జరగకుండా చూసుకోవడం మాత్రం ప్రభుత్వ బాధ్యతని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడుతూ. తుపాను పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ... పోలీసు, రెవెన్యూ శాఖలతో అనుసంధానమై పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. తీవ్ర ప్రభావిత ప్రాంతాల్లో రిహాబిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామని.. సాయంత్రం ఐదు గంటల తర్వాత రోడ్లన్నీ బ్లాక్ చేస్తామని ప్రకటించారు. భవనాలు కలిగిన వారు పేద కుటుంబాలకు తాత్కాలిక ఆశ్రయం కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారని చెప్పారు. విద్యుత్ స్తంభాలు, లైన్లు పునరుద్ధరించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మంత్రి తెలిపారు. ఎక్కడైనా చెట్లు కూలినా, రహదారులు మూసుకుపోయినా ఎన్డీఆర్ఎఫ్ దళాలు తక్షణమే చర్యలు తీసుకుంటాయని అన్నారు. నర్సాపురం, రాజోలులో తుపాను తీరం తాకే అవకాశం ఉన్న నేపథ్యంలో సాయంత్రం 5 గంటల తర్వాత ప్రజలంతా ఇండ్లకు చేరుకోవాలని సూచించారు. తుపాను సమయంలో ఎవరూ బయటకు రాకూడదని హెచ్చరించారు. ఆహారం, పాలు, త్రాగునీరు అన్ని పునరావాస కేంద్రాల్లో అందుబాటులో ఉంచామని మంత్రి తెలిపారు. రైతాంగం, ఆక్వా రంగం ఆందోళన చెందవద్దని... నష్టపరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. 'ఇది ఒక విపత్తు.. కానీ మనం కలిసికట్టుగా ఎదుర్కోవాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# కేడర్ నుంచి లీడర్ వరకు కదలి రండి టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం



**అమరావతి, అక్టోబర్ 28:** మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమంలో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (మంగళవారం) టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాన్ కారణంగా అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు. ప్రజలను అప్రమత్తం చేయండి.. రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను ముంపు నుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అదే మా లక్ష్యం. ప్రజలను చైతన్యపరుస్తూ ఎన్డీయే కార్యకర్తలు స్వచ్ఛంధ సేవకులుగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కేంద్ర సాయం కూడా కోరతామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడి నష్టాన్ని తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సంక్షోభ సమయాల్లో ప్రజల చెంతనే ఉండాలన్నారు. తుపాను సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగానికి ఎన్డీఏ పార్టీల యంత్రాంగం సహకరించాలని కోరారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తిత్లీ, హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు కూడా సమర్ధవంతంగా ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. విపత్తులు వచ్చినప్పుడు సమర్ధవంతంగా వ్యవహరిస్తారనే నమ్మకం ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రజలకు తోడుగా ఉందాం.. మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చెట్లు, స్తంభాలు వంటివి కూలినా యుద్ధ ప్రాతిపదిన తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందన్న సమాచారంతో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని క్షేత్రస్థాయిలో మోహరించామన్నారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులను వెనక్కి రప్పించామని.. వారితోనూ ఎన్డీయే శ్రేణులు సమన్వయంతో ఉండాలని సూచించారు. ప్రతి గంటకు బులిటెన్ కూడా విడుదల చేస్తామని తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా కేడర్ నుంచి లీడర్ వరకు ప్రజలకు అండగా నిలబడాలని సూచించారు. కూటమిని ఆదరించిన ప్రజలకు తోడుగా ఉండాలని వెల్లడించారు. దాదాపు 39 నియోజకవర్గాలకు వర్ష ప్రభావం ఎక్కువగా చూపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# దూస్తుకొస్తున్న మొంథా తుపాను అధికారులు అలర్ట్



**అమరావతి, అక్టోబరు 28:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్ర తుపాను గా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 10 కిలోమీటర్ల వేగంతో తుపాను కదిలిందని వెల్లడించారు. ప్రస్తుతానికి మచిలీపట్నాని 110 కిలోమీటర్లు, కాకినాడ కి 190 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 280 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమైందని వివరించారు. ఈ మేరకు ప్రఖర్ జైన్ ఓ ప్రకటన విడుదల చేశారు. (మంగళవారం) రాత్రికి కాకినాడ - మచిలీపట్నం మధ్య తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. తుపాను ఏపీ తీరానికి దగ్గరకు వచ్చే కొద్దీ తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని సూచించారు ప్రఖర్ జైన్. తుపాను నేపథ్యంలో రహదారులపై ఆంక్షలుతుపాను ప్రభావిత జిల్లాల్లో భారీ వర్షాల నేపథ్యంలో రహదారులపై అధికారులు ఆంక్షలు విధించారు. జాతీయ రహదారుల్లో ప్రయాణించే భారీ వాహనాలను ఇవాళ రాత్రి 7 గంటల నుంచి నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. తుపాను ప్రభావిత జిల్లాల కంటే ముందుగానే ఏదైనా సురక్షిత ప్రాంతంలో వాహనాలు నిలిపివేయాలని వాహనదారులకి సూచించారు. తుపాను నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయొద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కోరారు.

# మొంథా తుఫాన్ లోకేశ్ కీలక ఆదేశాలు




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్న మొంథా తుఫాన్ తీవ్రతపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో హోంమంత్రి వంగలపూడి అనిత, ఇతర ఉన్నతాధికారులతో ఆయన భేటీ అయ్యారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. ఏ ప్రాంతంలో మొంథా తుఫాన్ తీరం దాటుతోంది.. అనే అంశాలను లోకేశ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని లోకేశ్‌కు అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో నిన్నటి నుంచి వివిధ జిల్లాల్లో కురిసిన వర్షపాతంపై అధికారులను మంత్రి లోకేశ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. తుఫాన్ నేపథ్యంలో.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు లోకేశ్ వెల్లడించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా రహదారులు జలమయం అయ్యాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కాలువలు, వాగులు పొంగిపొర్లుతుండటంతో.. పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల కారణంగా.. విద్యుత్తు సరఫరాకు పలు ప్రాంతాల్లో అంతరాయం ఏర్పడింది. వర్షాలకు భారీ వృక్షాలు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను పర్యవేక్షిస్తుంది.

# కాంగ్రెస్ నేతలకు షర్మిల పిలుపు




**ఎన్టీఆర్:** మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ప్రజలను అప్రమత్తం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా మన వంతు సహాయక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించే విషయంలో నాయకులు ముందు నిలవాలన్నారు. ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నాయకులు అందరూ.. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవాలని షర్మిల విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాల్లో.. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. రహదారులపై నీరు చేరడంతో.. చెరువులను తలపిస్తున్నాయి. పలు కాలనీలకు వరద నీరుతో జలదిగ్బంధం అయ్యాయి. మరోవైపు తుఫాను ప్రభావం ఉన్న ప్రాంతాల ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు.

# తప్పనిసరి అయితేనే బయటకు రండి



**కృష్ణా, అక్టోబర్ 28:** మచిలీపట్నంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కొల్లు రవీంద్రఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మొంథా తుపాను ప్రభావం తీవ్రంగా ఉండబోతుందన్నారు. ఈరోజు రాత్రికి తీరం దాటే అవకాశం ఉండటంతో వంద కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులతో భారీ వర్షం కురుస్తోందన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని.. ఇళ్ల నుంచి ఎవరూ బయటికి రావద్దని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ తమకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నారని వెల్లడించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులందరూ క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ ప్రజలకు తగిన సూచనలు ఇస్తున్నారని మంత్రి తెలిపారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారని.. అక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా బియ్యంతో పాటు ప్రజలకు 3000 రూపాయల ఆర్థిక సాయం కూడా అందజేస్తున్నామని తెలిపారు. మంత్రి నారా లోకేష్ సీఎంవో నుంచి రాష్ట్రవ్యాప్తంగా తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలిస్తూ అక్కడి నుంచే ఆయా జిల్లాలకు సూచనలు చేస్తున్నారని చెప్పారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని వివరించారు. ప్రజలు కూడా తప్పనిసరి అయితేనే బయటికి రావాలని కోరారు. రెండు రోజులు ఈ భారీ వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంటుందని.. నిర్లక్ష్యంతో ఉండి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. పురాతన ఇళ్లు, చెట్లు కింద ఉండవద్దని.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలకు వినతి చేశారు. కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చినా అధికారులు పునరావాస కేంద్రాలకు తరలిస్తారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# గంటకు 12 కి.మీ వేగంతో దూసుకొస్తున్న మొంథా



**అమరావతి, అక్టోబర్ 28:** మొంథా తుపాను ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. ఇదిలా ఉండగా.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్ర తుపానుగా బలపడింది. గడిచిన 6 గంటల్లో గంటకు 12 కి.మీ వేగంతో తుపాను కదిలింది. ప్రస్తుతానికి మచిలీపట్నానికి 160 కి.మీ, కాకినాడకు 240 కి.మీ, విశాఖపట్నానికి 320 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. (మంగళవారం) రాత్రికి కాకినాడ- మచిలీపట్నం మధ్య తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో నేడు శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.

# మొంథా తుపాను ఎఫెక్ట్ విశాఖపట్నం నుంచి నడవాల్సిన విమానాలన్నీ రద్దు




**విశాఖపట్నం :** పశ్చిమ బంగాళాఖాతంలో తీవ్ర తుపాను మొంథా ఏపీని వణికిస్తున్నది. తుపాను ప్రభావంతో ఇప్పటికే పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. తుపాను మంగళవారం రాత్రి కాకినాడ తీరంలో తీరం దాటే అవకాశం ఉందని విశాఖపట్నం తుపాను హెచ్చరి కల కేంద్రం అంచనా వేసింది. తీరం దాటే సమయంలో గంటకు వంద కిలోమీటర్లకుపైగా వేగంతో గాలులు వీస్తాయని హెచ్చ రించింది. తుపాను నేపథ్యంలో విశాఖపట్నం నుంచి నడవాల్సిన 32 విమానాలను అధికారులు మంగళవారం రద్దు చేశారు. అక్టోబర్ 27న రెండు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు రద్దు చేసినట్లు విశాఖపట్నం విమానాశ్రయ డైరెక్టర్ ఎన్ పురుషో త్తమన్ తెలిపారు. ప్రాథమికంగా రోజుకు 30 నుంచి 32 వరకు దేశీయ అంతర్జాతీయ విమానాలను నడుస్తాయని. ఏ ప్రాంతంలో మొంథా తుఫాన్ తీరం దాటుతోంది.. అనే అంశాలను లోకేశ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.. వాటన్నింటిని నేడు రద్దు చేశామని తెలిపారు. తుపానుకు ముందు తర్వాత దశ ల్లో ఏఏఐ మార్గదర్శకాల ప్రకారం.. విమానాశ్రయం జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. విజయవాడ విమానాశ్రయంలో 16 విమానాలు రద్దు కాగా.. మొంథా తుఫాన్ ప్రభావంతో ఇప్పటికే పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయని లోకేశ్‌కు అధికారులు వివరించారు. ప్రాథమికంగా రోజుకు 30 నుంచి 32 వరకు దేశీయ అంతర్జాతీయ విమానాలను నడుస్తాయని.. వాటన్నింటిని నేడు రద్దు చేశామని తెలిపారు. ఐదింటిని నడిపించారు. విమానాశ్రయ పరిపాలన వివరాల ప్రకారం.. మంగళవారం కార్యకలాపా లను నిలిపివేయాలని నిర్ణయించింది. బుధవారం కార్యకలాపాలకు సంబంధించి సాయంత్రానికి స్పష్టత వస్తుందని అధికారులు తెలిపారు. అలాగే, తిరుపతి విమా నాశ్రయంలోనూ నాలుగు విమానాలు రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. మరో వైపు తుపాను నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే సైతం భారీగా రైళ్ల రద్దు చేసింది. దాదాపు 120 వరకు రైళ్లను రద్దు చేసినట్లుగా రైల్వే అధికారి ఒకరు వివరించారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఎల్ఐసి ఉనికికే ప్రమాదం !

ఆదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు.గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టు చప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్సు అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్సు విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదిం చాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి.



# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

- పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల
- మరింతగా తగ్గుతుందన్న అంచనాలు



**హైదరాబాద్,అక్టోబర్28:** దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగుతోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది. మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతుల పై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రా యాలు తొలగిపోయాయని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదపర్లకు కొత్త ఊపునిచ్చింది.

# దూసుకువస్తున్న మొంథా తుఫాన్



- కాకినాడ వద్ద తీరం దాటే అవకాశం
- తీరం దాటే సమయంలో భారీగా ఈదురుగాలులు
- గంటకు 90 నుంచి వంద కి.మీ వేగంతో ప్రచండగాలులు

**విశాఖపట్నం,అక్టోబర్28:** బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తీవ్ర తుపానుగా బలపడింది. ఈ మేరకు విశాఖలోని వాతావరణ కేంద్రం వెల్లడించింది.గంటకు 15 కి.మీ వేగంతో ఉత్తర వాయవ్య దిశగా తుపాను కదిలిందని తెలిపింది. ప్రస్తుతం మచిలీపట్నానికి 190 కి.మీ, కాకినాడకు 270కి.మీ, విశాఖపట్నానికి 340 కి.మీ దూరంలో తుపాను కేంద్రీకృతమైనట్లు వాతావరణ కేంద్రం పేర్కొంది. క్రమంగా ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని తెలిపింది. మంగళవారం సాయంత్రం లేదా రాత్రికి మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీవ్ర తుపాను తీరం దాటే అవకాశముందని వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 110 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది. మొత్తంగా ఆంధ్రా వైపుకు ఎంతో వేగంగా దూసుకొస్తోంది. తుపాను నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేసేందుకు అధికారులు అంతా సిద్ధం చేసుకున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90-110 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. తుపాను ప్రభావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు అతిభారీ వర్షాలు కురవనున్నాయని తెలిపారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచనలు చేశారు.తీవ్ర తుఫానుగా రూపాంతరం చెందిన మొంథా మరికొన్ని గంటల్లో తీరం దాటనుంది. దీని ప్రభావంతో ఏపీ, ఒడిశా, తెలంగాణ, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావంతో ఒడిశా, ఏపీలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో బీచ్‌ల వద్ద అధికారులు భద్రతా చర్యలు చేపట్టారు. అలల ప్రభావం ఎక్కువగా ఉండటంతో పర్యాటకులను సముద్రం వైపు వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ మైక్‌లలో అనౌన్స్ చేస్తున్నారు.

# కేంద్రానికి దివాళాకోరు విధానం



**ఎల్ఐసి మొత్తాలను ఆదానికి బదలాయించే కుట్ర**

**టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి తదితరుల ఆందోళన**

**విజయవాడ,అక్టోబర్28:** ఎల్ఐసిలోని వేల కోట్ల రూపాయలను అదానీకి అప్పనంగా అప్పగించిన కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు ఆర్థిక విధానాలపై రాజీలేని పోరాటం సాగించాలని ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి బి గోపీమూర్తి పిలుపునిచ్చారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, ప్రజాధనాన్ని కాపాడాలని, కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అమెరికా వాషింగ్టన్ పోస్ట్ కథనం ప్రకారం ఎల్ఐసి ధనం రూ.33 వేల కోట్లు అదానీ కంపెనీకి చెల్లించేందుకు జరిగిన చర్చల వివరాలు వెలుగులోకి రావడం దేశ ప్రజలను ఆందోళన గురిచేస్తోందన్నారు. ప్రజలు మౌనంగా ఉంటే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని, పోరాటంతోనే హక్కులను, ఆస్తులను కాపాడుకోవచ్చని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 15 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ప్రజలను ఒప్పించి ఎల్ఐసిలో ఖాతాదారులుగా మార్చడం ద్వారా సృష్టించిన సంపదపై కార్పొరేట్ల కన్ను పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరిలోనే అదాని గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెడితే ఖాతాదారుల కుగాని, దేశ ప్రజలకుగాని తెలియకుండా కేంద్ర ప్రభుత్వం దొంగచాటు వ్యవహారాలు నడుపుతోందని దుయ్యబట్టారు.

# తిరుమలలో మంచు దుప్పటి

**- ముసురు కమ్ముకోవడంతో భక్తులకు ఇక్కట్లు**

**తిరుమల,అక్టోబర్28:** మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం తిరుమలలో వేకువజాము నుంచే ముసురు వాతావరణం కనిపించింది. చిరుజల్లులే కావడంతో భక్తులకు పెద్దగా అసౌకర్యం కలుగలేదు. దట్టమైన పొగమంచు తిరుమలను కప్పేస్తోంది. సాయంత్రానికి చలి తీవ్రత పెరిగింది. తుఫాన్ ప్రకటనల నేపథ్యంలో రద్దీ కూడా తక్కువగానే ఉంది. ఆలయ పరిసరాల్లో భక్తులు పలుచగా కనిపించారు.పదిరోజుల నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తిరుమల ఘాట్‌రోడ్లపై ఫారెస్ట్, ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచారు. తరుచూ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలపై దృష్టి పెట్టారు. అనుకోకుండా కొండరాళ్లు, చెట్లు విరిగిపడితే వెంటనే స్పందించేలా సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘాట్‌రోడ్లలో నెమ్మదిగా ప్రయాణించాలని, చెట్ల కింద ఉండకూడదంటూ ప్రకటనలు చేశారు.



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# దుమ్మురేపిన స్మృతి మంధాన!



ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన దుమ్మురేపింది. కెరీర్ బెస్ట్ రేటింగ్ పాయింట్స్‌తో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో స్మృతి మంధాన అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో జరిగిన గత లీగ్ మ్యాచ్‌లో మంధాన సెంచరీతో చెలరేగిన విషయం విదితమే. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 ఇన్నింగ్స్‌లు ఆడిన మంధాన 365 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. ఇదే టోర్నీలో ఆస్ట్రేలియాపై 80, ఇంగ్లండ్‌పై 88 పరుగులు చేసింది. దాంతో స్మృతి మంధాన ఖాతాలో 828 రేటింగ్ పాయింట్స్ చేరాయి. స్మృతి మంధాన కెరీర్‌లో ఇదే అత్యుత్తమ రేటింగ్ పాయింట్స్. మంధాన తర్వాత ఆష్లీన్ గార్డ్‌నర్(731) రేటింగ్ పాయింట్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఆమె ఆరు స్థానాలు ఎగబాకింది. మంధానకు ఆమెకు 97 పాయింట్ల వ్యత్యాసం ఉంది. లారా వోల్వార్ట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకొని రెండో స్థానంలో నిలిచింది. భారత్ నుంచి మరే బ్యాటర్ టాప్-10లో లేకపోవడం గమనార్హం. హర్మన్ ప్రీత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 18వ స్థానంలో నిలవగా.. జెమీమా రోడ్రిగ్స్ 8 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌పై సెంచరీతో చెలరేగిన ప్రతికా రావల్ 12 స్థానాలు ఎగబాకి 27వ ర్యాంక్ అందుకుంది. బౌలింగ్ విభాగంలో ఆస్ట్రేలియా బౌలర్ అలాన కింగ్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఆ దేశానికే చెందిన ఆష్లీ గార్డ్‌నర్ రెండో స్థానంలో నిలిచింది. సౌతాఫ్రికా బౌలర్ మరిజన్నే కాప్ నాలుగు, దీప్తి శర్మ ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. గురువారం జరగనున్న సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ ప్రతీకా రావల్ గాయంతో జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. సమష్టిగా రాణిస్తేనే ఆస్ట్రేలియాపై టీమిండియాకు విజయం దక్కనుంది.

# టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్లు



టీ20 ఇంటర్నేషనల్ ఫార్మాట్ వచ్చాక క్రికెట్‌లో వేగం పెరిగింది. ఒకప్పుడు వన్డేలో సెంచరీ అంటే ప్రత్యేకంగా ఉండేది. కానీ పొట్టి ఫార్మాట్లో 20 ఓవర్ల ఆటలో సెంచరీ సాధించడం చాలా మంది దిగ్గజాలకు ఇప్పటికీ ఒక సవాలుగా మారింది. కేవలం 120 బంతుల ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడానికి బ్యాటర్లకు క్లీన్ హిట్టింగ్, నిలకడ, టెక్నిక్ అవసరం. ఇటీవల కాలంలో టీ20 క్రికెట్‌లో అనేక విధ్వంసకర బ్యాటర్లు తెరపైకి వచ్చారు. వారు పరుగులు సాధించడమే కాకుండా, మెరుపు సెంచరీలు సాధించి బౌలర్లకు ముప్పు తెచ్చారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్, రోహిత్ శర్మ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రిటకెట్లో 5 సెంచరీలతో గ్లెన్ మాక్స్‌వెల్‌తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు. 2007లో టీ20 ఇంటర్నేషనల్‌లో అరంగేట్రం చేసిన రోహిత్ ఇప్పటివరకు 159 మ్యాచ్‌లలో 4,231 పరుగులు చేశాడు. హిట్ మ్యాన్ అత్యధిక స్కోరు 121 పరుగులు. 140 స్ట్రైక్ రేట్, 32 కంటే ఎక్కువ సగటుతో రోహిత్ చాలాసార్లు టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఇంటర్నేషనల్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్లలో ఒకడు. 2012 నుండి 2025 వరకు ఆడిన 124 %%20 మ్యాచ్‌లలో మాక్సీ 5 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతడి అత్యుత్తమ స్కోరు 145 పరుగులు కాగా, ఫార్మాట్లో మొత్తం 2833 పరుగులు చేశాడు. 156 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధిస్తూ మాక్స్‌వెల్ ఫార్మాట్‌లో ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఫిల్ సాల్ట్ ఇటీవల అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. ఫిల్ సాల్ట్ కేవలం 50 మ్యాచ్‌లలోనే 4 సెంచరీలు సాధించాడంటే అతడు ఏ స్థాయిలో చెలరేగుతాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సాల్ట్ స్ట్రైక్ రేట్ 168 కంటే ఎక్కువ. ఇది ఈ ఫార్మాట్‌లో కనీసం 50 మ్యాచ్‌లాడిన ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అత్యధికం. ఫిల్ సాల్ట్‌ను ఇంగ్లాండ్ జట్టుకు టీ20 స్పెషలిస్ట్ అని భావిస్తారు. టీమిండియా 'మిస్టర్ 360 డిగ్రీ' ఆటగాడిగా పిలుచుకునే సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ సూర్య ఇప్పటివరకు 90 మ్యాచ్‌లలో 2670 పరుగులు చేయగా, ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి. 164 స్ట్రైక్ రేట్, 37 సగటుతో సూర్య క్రికెట్‌లోని అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. సమోవాకు చెందిన డేరియస్ విస్సర్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. విస్సర్ కేవలం 17 మ్యాచ్‌లలో 3 సెంచరీలు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. పొట్టి ఫార్మాట్‌లో విస్సర్ ఇప్పటివరకు 578 పరుగులు చేశాడు. అతని సగటు 41 కంటే ఎక్కువ, కాగా స్ట్రైక్ రేట్ 150 పైగా ఉంది.

# సూర్య పేలవ ఫామ్‌పై ఆందోళన అవసరం లేదు

● సూర్యకుమార్ యాదవ్‌కు అండగా గౌతమ్ గంభీర్



టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అండగా నిలిచాడు. సూర్య పేలవ ఫామ్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నాడు. దూకుడుగా ఆడాలనేది జట్టు నిర్ణయమని, ఆ ప్రయత్నంలోనే సూర్య విఫలమవుతున్నాడని వివరణ ఇచ్చాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. గత 7 మ్యాచ్‌ల్లో సూర్య 72 పరుగులు మాత్రమే చేయగలిగాడు. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచినా.. బ్యాటర్‌గా సూర్య నిరాశపర్చాడు. ఈ క్రమంలోనే అతనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సూర్యకుమార్ యాదవ్ మునపటిలా ఆడలేకపోతున్నాడని, జట్టుకు భారంగా మారాడనే కామెంట్లు వినిపిస్తున్నాయి. కెప్టెన్సీ లేకుంటే సూర్యకు తుది జట్టులో చోటు దక్కేది కాదనే అభిప్రాయం కూడా వ్యక్తమైంది. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో సూర్య ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పందించాడు. ఈ సిరీస్‌లో తప్పకుండా సూర్య రాణిస్తాడని ధీమా వ్యక్తం చేశాడు.'నిజాయితీగా చెప్పాలంటే సూర్య బ్యాటింగ్ ఫామ్‌పై నాకు ఎలాంటి ఆందోళన లేదు. ఎందుకంటే దూకుడైన బ్యాటింగ్ అప్రోచ్‌ను కొనసాగించాలని మేం జట్టుగా నిర్ణయించుకున్నాం. ఈ అప్రోచ్‌ను అనుసరించినప్పుడు వైఫల్యాలు కూడా ఎదురవుతాయి. 30 బంతుల్లో 40 పరుగులు చేయడం సూర్యకు పెద్ద కష్టం. అలా చేసి విమర్శల నుంచి తప్పించుకోవచ్చు. కానీ మేం అలా చేయలనుకోవడం లేదు. వ్యక్తిగత ప్రదర్శనల కన్నా జట్టు విజయానికే ప్రాధాన్యత ఇస్తున్నాం. దూకుడుగా ఆడి వైఫల్యం ఎదురైనా అంగీకరించాలని కలిసికట్టుగా నిర్ణయించాం. ఆసియా కప్‌లో అభిషేక్ అద్భుతంగా ఆడాడు. అతను ఇదే జోరును ఆస్ట్రేలియాతో సిరీస్‌లోనూ కొనసాగించాలని ఆశిస్తున్నాం. సూర్య కూడా టచ్‌లోకి వస్తే అతను మరింత బాధ్యత తీసుకుంటాడు. సూర్య గొప్ప వ్యక్తి. మంచి మనుషులే మెరుగైన నాయకులవుతారు. ఈ జట్టు తనది. ఆటను గమనించి అతనికి సరైన సలహాలు ఇవ్వడమే కోచ్‌గా నా పని.'అని గంభీర్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ తనకు మరో పెద్ద సవాల్ అని గంభీర్ ఇన్‌స్టాలో పేర్కొన్నాడు.

# 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో ప్రాక్టీస్..



భారత్ - ఆస్ట్రేలియా టీ20 సిరీస్ మొదలవబోతోంది. అక్టోబర్ 29 న ఇరు జట్ల మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కానీ కాన్‌బెర్రాలో విపరీతమైన చలితో టీమిండియా ఆటగాళ్లు తెగ ఇబ్బంది పడుతున్నారు. 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో డబుల్ జాకెట్లు వేసుకున్నా వణికిపోతూనే ప్రాక్టీస్ చేస్తున్నారు. వన్డే సిరీస్ ఓటమి తర్వాత టీ20 సిరీస్‌ను ఎలాగైనా గెలవాలని టీమిండియా చూస్తోంది. ఈ సిరీస్ టీ20 వరల్డ్ కప్ 2026కి కీలకం కానుంది. భారత్ - ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ఇలా ముగిసిందో లేదో అలా టీ20 సిరీస్ ఆరంభానికి సిద్ధమైంది. టీ20 సిరీస్‌తో పాటు చలికాలం కూడా ఎంటర్ అవడంతో పాపం టీమిండియా ప్లేయర్లు తెగ అవస్థలు పడుతున్నారు. భారత్ - ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్, అక్టోబర్ 29న కాన్‌బెర్రా వేదికగా జరగనుంది. దాంతో టీమిండియా ప్లేయర్లు రెండ్రోజుల ముందు నుంచే ప్రాక్టీస్ సెషన్ ప్రారంభించారు. అయితే కాన్‌బెర్రాలో విపరీతమైన చలి వాతావరణం ఉండటంతో అలానే ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నారు. టీమిండియా టీ20 స్క్వాడ్ ప్రాక్టీస్ సెషన్ వీడియోను బీసీసీఐ విడుదల చేసింది. కాన్‌బెర్రా వేదికగా మొదటి టీ20 జరగనుండటంతో.. సోమవారం భారత జట్టు క్రీడాకారులు ప్రాక్టీస్ మొదలుపెట్టారు. అయితే, కాన్‌బెర్రాలో కేవలం 8 డిగ్రీల ఉష్ణోగ్రతే ఉండటంతో, పాపం ప్లేయర్లు చలికి అల్లాడిపోయారు. అంత చలిలో కూడా క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశారు. ప్రాక్టీస్ సెషన్‌లో ప్రతీ ప్లేయర్ డబుల్ జాకెట్ వేసుకున్నప్పటికీ చలికి తట్టుకోలేక పోయారు. భారత జట్టు ఆటగాళ్ల హావభావాలు, ఫన్నీ ఎక్స్‌ప్రెషన్‌ను క్యాప్చ్యూర్ చేసిన బీసీసీఐ వాటన్నింటినీ ఓ వీడియోగా చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో పాటు జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ చలికి వణికిపోయారు. అయినా కూడా ప్రాక్టీస్ సెషన్ స్కిప్ చేయకుండా అలానే కొనసాగించారు. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌ను 1 -2 తేడాతో ఓడిపోవడంతో.. టీ20 సిరీస్‌ను ఎలాగైనా కైవసం చేసుకోవాలని భారత్ చూస్తోంది. యువ ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ఇటీవల ఆసియా కప్ 2025లో ఓటమి ఎరుగకుండా వరుస విజయాలతో టైటిల్ సొంతం చేసుకుంది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత నుంచి టీ20ల్లో టీమిండియా దూసుకుపోతోంది. ఆల్‌రౌండర్లతో సత్తా చాటుతూ ప్రతీ సిరీస్‌లోనూ విజయం సాధిస్తూ వస్తోంది. మరి ఆస్ట్రేలియాపై కూడా విజయం సాధిస్తుందా? లేదా? అనేది వేచి చూడాలి. భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఐదు టీ20 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 మరి కొద్ది నెలల్లోనే ఉండటంతో ఈ సిరీస్ ఇరు జట్లకి చాలా కీలకంగా మారనుంది. దాంతో ఐసీసీ ఐదు టీ20ల సిరీస్‌కు మొగ్గు చూపింది. కాన్‌బెర్రా, మెల్‌బోర్న్, హొబార్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ వేదికగా ఈ ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. టీమిండియా నుంచి అభిషేక్ శర్మ, తిలక్ వర్మ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నారు.

# ఫామ్ కంటే జట్టు గెలుపే నాకు ముఖ్యం

● టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్



తన పేలవ ఫామ్‌పై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తన వ్యక్తిగత ఫామ్ కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని తెలిపాడు. అయితే ఈ ఏడాది తాను ఆశించిన రీతిలో రాణించలేకపోయానని అంగీకరించాడు. ఆస్ట్రేలియా తో టీ20 సిరీస్ కోసం బాగా కష్టపడ్డానని, నెట్స్‌లో బాగా సన్నదమయ్యానని తెలిపాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక ఇన్నింగ్స్‌లో 75 పరుగులు చేయడం గమనార్హం. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మంగళవారం సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన పేలవ ఫామ్‌పై స్పందించాడు.' ఫామ్‌లోకి రావడానికి నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కూడా బాగానే హార్డ్ వర్క్ చేశాను. ఈ సిరీస్ కోసం ఇక్కడికివచ్చే ముందు భారత్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను. ఇక్కడ కూడా నెట్స్‌లో తీవ్రంగా కష్టపడ్డాను. ఈ సిరీస్‌లో మెరుగ్గా రాణిస్తానని ఆశిస్తున్నా. పరుగు లది ఏం ఉంది. ఈ రోజు కాకపోతే రేపు వస్తాయి. కానీ జట్టు విజయం కోసం కష్టపడటం ముఖ్యం. విభిన్నమైన పరిస్థితుల నుంచి జట్టు మీ నుంచి ఏం కోరుకుంటుందనేది కీలకం. నేను ఒక్కో మ్యాచ్‌ను లక్ష్యంగా తీసుకుంటాను. శుభారంభం దక్కితే మంచి విషయం అవుతుంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో తీవ్రంగా గాయపడిన శ్రేయస్ అయ్యర్ గురించి సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటి వరకు 85 టీ20లు ఆడిన సూర్య 37.08 సగటుతో 2670 పరుగులు చేశాడు. ఇందులో 21 హాఫ్ సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి. అయితే 2021-2023 మధ్యలోనే అతను మెజార్టీ పరుగులు చేయడం గమనార్హం. ఈ మధ్య కాలంలో 57 ఇన్నింగ్స్‌లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 45.55 సగటుతో 2141 పరుగులు చేశాడు. ఇందులో 4 శతకాలతో పాటు 17 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి ఆందోళన చెందడం లేదు. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ప్రాణాంతక గాయంపై టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్‌ను వెనక్కి పరుగెత్తుతూ అందుకునే క్రమంలో కిందపడిపోయాడు. దాంతో అతని పక్కటెముకలు నేలను బలంగా తాకడంతో అతని ప్లీహానికి గాయమైంది. ప్లీహంలో చీలిక ఏర్పడి అంతర్గత రక్త స్రావం జరిగింది. దాంతో అతన్ని ఐసీయూలో చేర్చి చికిత్స అందించారు. రక్త స్రావం ఆగిపోవడంతో జనరల్ వార్డ్‌కు షిఫ్ట్ చేశారని సూర్య తెలిపాడు. ఆస్ట్రేలియాతో బుధవారం జరగనున్న తొలి టీ20 నేపథ్యం మంగళవారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. శ్రేయస్ అయ్యర్ గాయానికి సంబంధించి కీలక విషయాలు వెల్లడించాడు.'శ్రేయస్ గాయపడ్డాడని తెలిసిన వెంటనే నేను అతనికి ఫోన్ చేశాను. కానీ మొబైల్ అతని దగ్గరలేదని తెలిసింది. దాంతో ఫిజియో కమలేష్ జైన్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. కానీ గత రెండు రోజులుగా శ్రేయస్ అయ్యర్‌తో నేను మాట్లాడుతున్నాను. ఫోన్‌తో మాట్లాడుతున్నాడంటే అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లే కదా..? ప్రస్తుతం అతను బాగానే ఉన్నాడు. డాక్టర్లు అతనితో ఉన్నారు. కొన్ని రోజులు పర్యవేక్ష ణలో ఉంచుకోనున్నారు. ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ అందరికి స్పందిస్తున్నాడు. మాట్లాడుతున్నాడు. ఇది మంచి విషయం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా ఫిజియోలను బీసీసీఐ చీఫ్ డాక్టర్ దిన్షా పార్థివాలా ప్రత్యేకంగా అభినందించారు. వారి వేగవంతమైన స్పందన కారణంగానే శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పిందని బీసీసీఐకి తెలియజేశారు. అదృష్టవశాత్తు శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పినా.. మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సుదీర్ఘ సమయం పట్టనుంది.

# టీ20లో ఆసక్తికర ఘటన






బంగ్లాదేశ్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి టీ20లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బంగ్లాదేశ్ బ్యాటర్ టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాగా అంపైర్ ఔటిచ్చాడు. దాంతో అంతా అవాక్కయ్యారు. కానీ బ్యాటర్ హిట్ వికెట్ అయ్యాడని తెలిసి నోరెళ్లబెట్టారు. సోమవారం జరిగిన తొలి టీ20లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. షై హోప్ హిట్‌వికెట్‌తో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగియగా.. వెస్టిండీస్ 16 పరుగుల తేడాతో గెలుపొందింది. రొమారియో షెఫర్డ్ వేసిన ఆఖరి ఓవర్ నాలుగో బంతిని టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాడు. కానీ ఈ షాట్ ఆడే క్రమంలో స్టంప్స్‌ను తొక్కేసాడు. దాంతో అంపైర్ ఔటవ్వగా.. టస్కిన్ అహ్మద్ నవ్వుకుంటూ వెళ్లిపోయాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 165 పరుగులు చేసింది. అలిక్ అథనాజే(34), బ్రాండన్ కింగ్(33), షైహోప్(46 నాటౌట్), రోవ్‌మన్ పోవెల్(44 నాటౌట్) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టస్కిన్ అహ్మద్(2/36) రెండు వికెట్లు తీయగా.. రిషద్ హొస్సేన్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌటైంది. తంజిమ్ హసన్ సకీబ్(27 బంతుల్లో 3 ఫోర్లతో 33), టౌహిడ్ హృదయ్(28) రాణించినా ఫలితం లేకపోయింది.


TO-DAY TELANGANA Telugu News Paper టుడే తెలంగాణ తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఆగని బెదిరింపులు..

## ఈసారి రజనీ, ధనుష్ టార్గెట్‌గా ఈమెయిల్



తమిళనాడులో బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతోంది. రాష్ట్రంలో వరుసగా సినీ, రాజకీయ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని వస్తున్న బెదిరింపులు కలకలం సృష్టిస్తున్నాయి. తాజాగా సూపర్‌స్టార్ రజనీకాంత్, ప్రముఖ నటుడు ధనుష్ ఇళ్లకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. వీరితో పాటు టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుతంగై ఇంటిని కూడా పేల్చేస్తామంటూ గుర్తుతెలియని వ్యక్తులు ఈమెయిల్ పంపారు.వివరాల్లోకి వెళితే... చెన్నైలోని డీజీపీ కార్యాలయానికి ఒక ఈమెయిల్ అందింది. అందులో పొయెస్ గార్డెన్‌లోని రజనీకాంత్, ధనుష్ నివాసాలతో పాటు కీల్పాక్కంలో ఉన్న కాంగ్రెస్ నేత సెల్వపెరుతంగై ఇంటిని పేల్చివేస్తామని ఆగంతకులు హెచ్చరించారు. ఈమెయిల్ అందిన వెంటనే అప్రమత్తమైన ఉన్నతాధికారులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలను హుటాహుటిన రంగంలోకి దించారు. సంబంధిత ప్రదేశాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.ఇటీవల కాలంలో తమిళనాడులో ప్రముఖులకు బాంబు బెదిరింపులు రావడం ఇది మొదటిసారి కాదు. ఈ నెల 3న ముఖ్యమంత్రి స్టాలిన్, నటి త్రిష నివాసాలు, బీజేపీ కార్యాలయంతో పాటు డీజీపీ ఆఫీసుకు సైతం బాంబు బెదిరింపులు వచ్చాయి. అలాగే, అక్టోబర్ 13న కూడా సీఎం స్టాలిన్, రజనీకాంత్ ఇళ్లకు ఇలాంటి బెదిరింపు మెయిల్స్ రావడం గమనార్హం. ఈ వరుస ఘటనలతో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.తాజా ఘటన నేపథ్యంలో చెన్నై వ్యాప్తంగా భద్రతను పెంచారు. ఈమెయిల్ ఎవరు పంపారనే దానిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. వరుస బెదిరింపుల వెనుక ఒకే ముఠా హస్తం ఉందా? లేక వేర్వేరు వ్యక్తులు ఈ చర్యలకు పాల్పడుతున్నారా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.




# నాకు డబ్బు ముఖ్యం కాదు: ప్రియమణి

సినీ పరిశ్రమలో ఎప్పటినుంచో చర్చలో ఉన్న 'వేతన అసమానత' అంశంపై నటి ప్రియమణి తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించారు. కథానాయకులతో పోలిస్తే తనకు తక్కువ పారితోషికం లభించిన సందర్భాలు ఉన్నప్పటికీ, తాను డబ్బు కంటే పాత్రలకే ఎక్కువ విలువ ఇస్తానని ఆమె స్పష్టం చేశారు. దక్షిణాది, ఉత్తరాది భాషల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రియమణి తాజా ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "నిజం చెప్పాలంటే, నా కెరీర్‌లో చాలాసార్లు నా సహనటుల కంటే తక్కువ పారితోషికం తీసుకున్నాను. కానీ ఈ విషయం నన్ను ఎప్పుడూ బాధపెట్టలేదు. ఎందుకంటే నేను డబ్బు కోసం సినిమాలు చేయను. నాకు పాత్ర నచ్చితే, అది ఎంత చిన్నదైనా సంతోషంగా ఒప్పుకుంటాను. సాధారణంగా స్టార్‌డమ్‌ను బట్టి పారితోషికం నిర్ణయిస్తారు, దాన్ని నేను గౌరవిస్తాను. అయితే ఒక పాత్రకు నేను అర్హురాలినని నాకు అనిపించినప్పుడు మాత్రం కచ్చితంగా డిమాండ్ చేస్తాను. కానీ అనవసరంగా రెమ్యూనరేషన్ పెంచమని అడగను. నటన వల్లే ప్రేక్షకులు మనల్ని గుర్తుంచుకుంటారు కానీ, మన పారితోషికం వల్ల కాదు" అని ప్రియమణి వివరించారు.ఇదే ఇంటర్వ్యూలో, దక్షిణాది, ఉత్తరాది పరిశ్రమల్లో పని విధానంలో ఉన్న తేడాల గురించి కూడా ఆమె ఆసక్తికరంగా మాట్లాడారు. "సౌత్‌లో ఉదయం 8 గంటలకు షూటింగ్ అంటే, సరిగ్గా ఆ సమయానికే మొదలవుతుంది. కానీ నార్త్‌లో మాత్రం ఆ సమయానికి నటీనటులు ఇంటి నుంచి బయల్దేరుతారు. వర్క్ డిసిప్లిన్‌లో ఈ తేడా స్పష్టంగా కనిపిస్తుంది" అని ఆమె తెలిపారు.ప్రస్తుతం ప్రియమణి కెరీర్ పరంగా బిజీగా ఉన్నారు. ఇటీవలే 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ', 'ది గుడ్ వైఫ్' వంటి వెబ్ సిరీస్‌లతో ప్రేక్షకులను పలకరించిన ఆమె, త్వరలో తమిళ స్టార్ హీరో విజయ్ నటిస్తున్న భారీ చిత్రం 'జన నాయగన్'లో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు.

# ఎడిసన్ ఆఫ్ ఇండియా : మాధవన్ మరో ప్రయోగం

రాకెట్రి : నంబి ఎఫెక్ట్‌కమర్షియల్ విజయం తర్వాత, ఆర్.మాధవన్ మరోసారి సైంటిస్ట్ పాత్రలో నటిస్తున్నాడు. రాకెట్ సైన్స్ పితామహుడిగా పేరున్న ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ (తమిళియన్) పాత్రలో అతడి నటనకు ప్రశంసలు కురిసాయి. 2022లో విడుదలైన ఈ చిత్రం ఉత్తమ ఫీచర్ ఫిలిం కేటగిరీలో జాతీయ అవార్డును సైతం అందుకుంది. ఈ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో రూపొందించిన మాధవన్ టైటిల్ పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించాడు.

ఇప్పుడు మాధవన్ మరో సైంటిస్ట్ పాత్రలో నటిస్తున్నారు. భారతీయ సైంటిస్ట్ -ఇంజనీర్ జిడి నాయుడుగా అతడు తనను తాను తెరపై ఆవిష్కరించుకుంటున్నారు. పారిశ్రామిక మార్గదర్శకుడు నాయుడు పాత్రలో మాధవన్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ తాజాగా ఆవిష్కరించారు. ఈ పోస్టర్ చూడగానే..



సైంటిస్ట్ నాయుడు ఒరిజినల్ గెటప్‌లోకి మ్యాడీ ఒదిగిపోయిన తీరు ఆశ్చర్యపరుస్తోంది. బట్టతల.. సోడాబుడ్డి కళ్లద్దంతో వృద్ధ ఇంజనీర్‌గా కనిపిస్తున్న మాధవన్ ని గుర్తు పట్టడం ఎవరికైనా చాలా కష్టం. వర్క్‌షాప్‌లో లోహానికి టంకం వేస్తూ అతడు నిజమైన ప్రయోగశీలిగా కనిపిస్తున్నాడు. జి.డి. నాయుడు ఎవరి పాఠాలు వినలేదు. అతడు సెల్ఫ్ టీచింగ్ ఇంజనీర్.. పారిశ్రామికవేత్తగా తనను తాను ఆవిష్కరించుకున్నాడు. ఎందరికో మార్గదర్శకుడుగా మారారు. ఆయనను %-%ఎడిసన్ ఆఫ్ ఇండియా%-% అని పిలుస్తూ ఈ ప్రపంచం అతడి గొప్పతనాన్ని కీర్తించింది.మ్యాడీ తాజా లుక్ చూడగానే అతడు మరో సైంటిస్ట్ పాత్రకు ప్రాణం పోస్తున్నాడని నెటిజనులు కీర్తిస్తున్నారు. ప్రతిష్ఠాత్మక బయోపిక్ కి గోవింద్ వసంత సంగీతం అందిస్తుండగా, అరవింద్ కమలనాథన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.వర్గీస్ మూలన్ పిక్చర్స్ అధినేతలు వర్గీస్ మూలన్, విజయ్ మూలన్ .. ట్రైకలర్ ఫిల్మ్స్ అధినేతలు ఆర్. మాధవన్ - సరితా మాధవన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ బ్యానర్లు గతంలో ఇస్రో శాస్త్రవేత్త నంబి నారాయణన్ బయోపిక్ అయిన రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్‌ను నిర్మించిన సంగతి తెలిసిందే.ఈ బయోపిక్ చిత్రానికి కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సత్యరాజ్, జయరామ్, ప్రియమణి, దుషార విజయన్, తంబి రామయ్య, వినయ్ రాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నటుడు యోగి బాబు కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రను పోషిస్తున్నారని కథనాలు వచ్చినా, దీనిని మేకర్స్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# 'మా ఇంటి బంగారం'...

## కొత్త సినిమా మొదలుపెట్టిన సమంత




గత కొద్ది నెలలుగా ఉన్న ఊహాగానాలకు తెరదించుతూ స్టార్ హీరోయిన్ సమంత తన కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. 'మా ఇంటి బంగారం' అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. ఈ విషయాన్ని సమంత స్వయంగా తన సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రలాలా మూవింగ్ పిక్చర్స్' పతాకంపై ఆమె ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటం విశేషం.ఈ ప్రారంభోత్సవానికి సంబంధించిన కొన్ని ఫొటోలను సమంత తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ఈ వేడుకలో ఆమె నారింజ రంగు సల్వార్ కమీజ్‌లో ఎంతో ఉత్సాహంగా కనిపించారు. ఆమెతో పాటు తన పెంపుడు శునకం 'హాష్' కూడా ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీనికి సంబంధించిన ఫొటోను షేర్ చేస్తూ, "ఏం చూస్తున్నావ్? వాళ్లు షూటింగ్‌తో బిజీగా ఉన్నారు" అని సరదా క్యాప్షన్ జోడించారు.

"ప్రేమ, ఆశీర్వాదాల మధ్య 'మా ఇంటి బంగారం' ప్రయాణం ముహూర్తంతో ప్రారంభమైంది. మేం ఏం సృష్టిస్తున్నామో మీతో పంచుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ఈ ప్రత్యేకమైన సినిమాను ప్రారంభిస్తున్న మాకు మీ ప్రేమ, మద్దతు కావాలి" అని ఆమె తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ నెలలోనే తన కొత్త సినిమా షూటింగ్ మొదలవుతుందని సమంత ఇటీవల అభిమానులకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇదిలా ఉండగా, ఇటీవల ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2025లో పాల్గొన్న సమంత తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న సవాళ్లపై మాట్లాడారు. "నా విడాకులు, అనారోగ్యం.. ప్రతీది ప్రజల ముందు బహిర్గతమైంది. బలహీనంగా ఉన్నందుకు నిరంతరం విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కొన్నాను" అని ఆమె తన ఆవేదనను పంచుకున్నారు.అల్లు అర్జున్ నటించిన 'పుష్ప: ది రైజ్' చిత్రంలోని 'ఊ అంటావా' పాటలో నటించడంపైనా ఆమె స్పందించారు. "అటువంటి పాటలు నేను చేయగలనా లేదా అని పరీక్షించుకోవడానికే చేశాను. నన్ను నేను ఎప్పుడూ సెక్సీగా భావించలేదు. అది కేవలం ఒక సవాలుగా తీసుకుని చేసిన ప్రయత్నం మాత్రమే" అని సమంత వివరించారు

# 'జైలర్ 2'లో బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ విద్యాబాలన్.!



రజనీకాంత్ కెరియర్లో చెప్పుకోదగిన సినిమాల జాబితాలో తప్పకుండా కనిపించేది 'జైలర్'. సన్ పిక్చర్స్ బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాకి నెల్సన్ దర్శకత్వం వహించాడు. 200 కోట్లకి పైగా బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా, 600 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టింది. కథాకథనాలతో పాటు, అనిరుధ్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకి ప్రధానమైన బలంగా నిలిచింది. అలాంటి ఈ సినిమాకి సీక్వెల్ రూపొందుతోంది.'జైలర్ 2' సినిమాకి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. మొదటి భాగంలో ఉన్న ఆర్టిస్టులు ఈ సీక్వెల్ లో కొనసాగనున్నారు. అయితే బాలీవుడ్ నుంచి ఒక సీనియర్ స్టార్ ను .. సీనియర్ హీరోయిన్ ను తీసుకున్నట్టుగా సమాచారం. ఆ సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి అయితే, ఆ బాలీవుడ్ భామ విద్యాబాలన్. ఈ ఇద్దరివీ ఈ సినిమాలో కీలకమైన పాత్రలనీ .. చాలా పవర్ఫుల్ పాత్రలని తెలుస్తోంది. 'జైలర్'లో లోకల్ రౌడీగా వినాయకన్ చెలరేగిపోయాడు. అయితే ఈ సీక్వెల్లో విలన్ గా మిథున్ చక్రవర్తి కనిపించనున్నాడు. ఆయన కూతురు పాత్రలో విద్యాబాలన్ కనిపించనుందని అంటున్నారు.



# డకాయిట్ కొత్త రిలీజ్ డేట్

శేష్ నటిస్తున్న తాజా చిత్రం 'డకాయిట్'. మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్. ఈ సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తోంది. తొలుత ఈ సినిమాలో శృతి హాసన్‌ని హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ, అనుకోకుండా ఆమె ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకుంది. ఆ తర్వాత మృణాల్ ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల చేద్దామని భావించారు. కానీ, అనుకోని కారణాల వల్లా ఆ తేదీకి సినిమా రిలీజ్ చేయడం కుదరకపోవడంతో కొత్త విడుదల తేదని ప్రకటించారు. వచ్చే ఏడాది ఉగాది కానుకగా ఈ సినిమాను విడుదల చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. మార్చి 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం థియేటర్లలో సందడి చేయనుంది.